
**పెద్దవాడు తప్పు చేసినా, "వార్నింగ్"తో సరిపోయింది. పేదవాడు తప్పు చేయకపోయినా శిక్ష అనుభవించాడు ఏమిటీ "తప్పు" న్యాయం?**

# తప్పు



రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు పాలపిట్ట రంగు ప్లిమత్ కారు ఆగింది. అందులోంచి బరువైన సత్యశివ సుందరం గారు జేబులో లక్ష రూపాయల సెల్ఫ్ చెక్‌తో నిదానంగా దిగారు. ఆయన చేతిలో ఖరీదైన గొడుగు ఉంది. రుమాలుతో ఒకసారి చెమట సున్నితంగా వత్తుకున్నారు. జేబులు తడుముకుంటూ బ్యాంకు మెట్లు ఎక్కారు బ్యాంకులో ఒకరిని ఒకరు తోసుకుంటూ కౌంటరు దగ్గర హనుమంతుడి తోకలా జనం పెరిగి పోతున్నారు.

కె. అండ్ కె. ప్రొడక్షన్సు అనే సినిమా కంపెనీ బోయ్ "తంబి" ఐదు వందల రూపాయలకి బేరర్ చెక్కు తెచ్చి కూడా అప్పటికే రెండుసార్లు లైనులోంచి ఇవతలకినెట్టి వేయబడ్డాడు. అతని వాలకం చూసి ఈ అవతారం డబ్బు తీసుకోడానికే వచ్చిందా అన్న సందేహంకూడా కలిగింది ఖరీదయిన ఆ వ్యక్తులకు ఇక చేసేదిలేక వారగా ఒదిగి పోయాడు తంబి.

సత్యశివసుందరంగారు కూడా తంబిని చూశారు. పురుగుని చూసినట్లు అసహ్యించుకున్నారు. లైనులో నిలబడ్డారు.

జనం వచ్చేవారు వస్తున్నారు. డబ్బు కట్టేవాళ్ళూ తీసుకొనే వారూ.

తంబి మళ్ళీ వరుసలో చేరాడు భయం భయంగా.

సత్యశివసుందరంగారు, టోకెన్ పుచ్చుకున్నారు. గుప్పిట్లో గట్టిగా పట్టుకొని పేమెంటు కౌంటరువైపు దారితీశారు.

తంబికి కూడా టోకెన్ దొరికింది ఎలాగో కష్టం మీద. ముందు సత్యశివ సుందరంగారు. వెనుక తంబి క్యాష్‌కౌంటరులో ఉన్నారు.

సత్యశివసుందరంగారు అన్నీ ఏభై రూపాయల కట్టలు యియ్యమని అడిగారు క్యాషియర్‌ని. అలాగే యిచ్చాడు. ఆయన లెక్క చూసుకుంటున్నారు.

తంబిని మళ్ళీ ఎవరో వరసలోంచి గెంటేశారు. తెల్లబోతూ ఎక్కడ నిలబడాలో అర్థంకాక స్థాణువయిపోయాడు.

"అయ్యో. 5,000 నా డబ్బు. యాభై రూపాయల కట్ట ఒకటి కనిపించడం లేదయ్యోయ్ కాషియరూ! తక్కువ యిచ్చారులా వుంది." సత్యశివసుందరం గారి గావుకేక.

జనం అంతా ఉలిక్కిపడ్డారు. తంబిని కూడా ఆలోచనలు వదలి ఎటో పారిపోయాయి.

"నేను సరిగ్గానే యిచ్చాను. జాగ్రత్తగా లెక్కపెట్టుకోండి. ఎక్కడ పోయిందో" అన్నాడు క్యాషియర్ విసురుగా.

"అమ్మ నాయనోయ్! ఒకటా రెండా ఐదువేల రూపాయలు. ఎవడో కొట్టేశాడు. ఎవడు కొట్టేశాడో" చుటూ జనాన్ని అనుమానంగా చూస్తూ వగరుస్తూ అన్నారు సత్యశివసుందరంగారు.

ఆయన దృష్టి తంబిమీద నిలిచిపోయింది. "వీడే అయ్యుంటాడు పట్టుకోండి." అన్నారు తంబిని చూపిస్తూ

ఎవరో తంబి రెక్క పట్టుకున్నారు.

"నేను సినిమా కంపెనీలో బోయ్‌ని. మా బాస్ డబ్బు తెమ్మన్నారు. ఇదిగో టోకెన్ చూడండి" అంటూ గుప్పిట తెరచి చూపించాడు తంబి.

"వాడి మాటలకేం! ఇందాకణ్ణించీ నా వెనకాలే తిరుగుతున్నాడు. దొంగ వెధవ. వీడే అవుతాడు నా కట్ట కాజేసిన వాడు" అన్నారు సత్యశివసుందరంగారు.

చుట్టూ జనం మూగారు.

"నాకేం తెలీదు. నేను తియ్యలేదు." అని బ్రతిమాలుతున్నాడు తంబి అందర్నీ.

"వీడు యిలా చెపుతాడా నాలుగు తగల్నియ్యండి" జనంలోంచి ఎవరిదో సలహా.

అంతే తలో రెండూ వడ్డించేశారు వరుసగా. "చెప్పు!" అంటున్నారు.

"నాకేం తెలీదు" అన్నాడు ఏడుస్తూ తంబి వెక్కిళ్ళమధ్య.

వాడి జేబులు వెతికినా ఎక్కడా దొరకలేదు. ఆ నోట్ల కట్ట.

"ఇలాటి వాళ్ళకి గ్రూపు ఉంటుందండీ బాబూ! వీడు కొట్టేసిన సొమ్ము దగ్గర ఉంచుకుంటాడా? ఈ పాటికి నడిపేసే వుంటాడు." అని ఒకరన్నారు.

"ఇలాగకాదు' వీణ్ణి పోలీస్‌ల కప్పగించండి. వాళ్ళే చూస్తారు వీడి సంగతి" అన్నారు మరొకరు ఆత్మీయత ఉట్టిపడుతూ.

సత్యశివసుందరంగారు పోలీస్‌కి ఫోన్ చేయించారు.

ఈలోగా తంబిని "చెప్పు ఎవడికిచ్చావో డబ్బు." అంటూ మూగిన జనం తల టి తగలనిస్తున్నారు.

తంబి "ప్రమాణపూర్తిగా నాకు తెలీదు" అనే అంటున్నాడు.

"దొంగవెధవ. ముండి వెధవ నిండా పదిహేనేళ్ళుండవు. ఎంతపని చేశాడో చూశారా!"

తంబిమీద వినిపిస్తున్న దెబ్బల చప్పుడుతోపాటు తిట్ల జోరు.

పోలీస్ వ్యాన్ వచ్చింది.

జనం మధ్య నిశ్శబ్దం తాండవించింది కొద్ది క్షణాలు.

ఇన్‌స్పెక్టర్ రొటీన్ వర్క్ మొదలు పెట్టాడు.

ఆదర్శ దాంపత్య మాసపత్రిక

అభిసారిక

వదవండి రు. 1-50

ఇందులో సంతానం లేనివారికి చక్కని మార్గాలు—

దాంపత్యానందం పొందటానికి తగ్గ ఉపాయాలు—

సెక్సు సైన్సు - గౌతమ

ధర్మశాస్త్రం - ఇంకా పాఠకుల లైంగిక సమస్యలకు సమాధానాలు లభిస్తాయి.

లేనిచోట్ల ఏజెంట్లు కావాలి

అభిసారిక, శామలకోట - 533 440

నవలా సముద్రంలో ప్రేమ ప్రయాణం!

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

పాఠకులకు సరస వినోదం!

వర్ధమాన రచయిత్రి మిస్ పాటిబండ్ల విజయలక్ష్మి

సరికొత్త సీరియల్

'రాగతరంగిణి'

త్వరలో ప్రారంభం!

గుప్త రోగములకు చికిత్స

మీలో యువకశక్తి నశించిందని మీరు బాధపడుతున్నారా? అయితే మా 'స్పెషల్ ధాతు ప్లాస్టిక్ ఉర్జా'ను వాడి శీఘ్రస్ఖలనం, రాత్రి స్ఖలనం, పైల్సు మరియు అనేక రకాల దేహలోపాలకు పూర్తి చికిత్సను పొందండి. ఒక సీసా ధర రు. 14-00 పూర్తి కోర్సు రు. 35-00. స్త్రీలు కూడా వ్రాయవచ్చును. మీ ఉత్తరాలు రహస్యంగా వుంచబడును. వెంటనే వ్రాయండి. అడ్రసు :

JANTA AYURVED BHAVAN (RK5)
P.o Lal Bigha (Gaya) P.C-805108

దేవి మిల్లు REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు

స్త్రీలకు ఆరోగ్యమునిచ్చి ఎల్లప్పుడు కాపాడును

SEALED PACKING 12 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO. MADRAS-21

"సత్యశివసుందరంగారు ఎవరు?" ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టరు గంభీరంగా.

"నేనేనండీ!" సత్యశివసుందరంగారు ఒక అడుగు ముందుకు వేశారు.

"మీ డబ్బు పోయిందని ఫోన్‌లో రిపోర్టు యిచ్చారుగదూ?" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"చిత్తం" అన్నారు వినయంగా.

"సరిగ్గా లెక్క చూశారా డబ్బు మళ్ళీ" మరొక ప్రశ్న ఇన్‌స్పెక్టరు నించి.

"చిత్తం! చిత్తం!" అన్నారు సత్యశివసుందరం.

తంబి నిశ్శబ్దంగా రోదిస్తున్నాడు. అతని బుగ్గలమీద ఎండిపోయిన కన్నీటి చారికలు మరచిపోయిన మానవత్వానికి చిహ్నాలుగా నిలచి పోయాయి.

"ఏయ్ 144 ఆ కుర్రాణ్ణి వ్యాన్ ఎక్కించండి. స్టేషన్‌లో అతని సంగతి చూద్దాం" అన్నాడు ఇన్‌స్పెక్టర్

"యస్ సర్" వినయంగా అన్నాడు 144. "ఏయ్ నడు" అని గద్దించాడు తంబిని.

ఎండిపోయిన చెరువుల్లా ఉన్న తంబి కళ్ళు ఇక వర్షించలేకపోయాయి. గజగజా వణుకుతూ పోలీసుని బ్రతిమాలుతున్నాడు వాళ్ళు వినలేదు.

"మీరు కూడా స్టేషన్‌కి రండి. రిపోర్టు రాద్దురుగాని" అన్నాడు ఇన్‌స్పెకరు సత్యశివసుందరాన్ని ఉద్దేశించి.

సత్యశివసుందరంగారు గొడుగుతో సహా బయలుదేరారు.

ఎండలో రెండడుగులు కూడా వెయ్యలేని సత్యశివసుందరంగారు గొడుగు విప్పేసరికి కొత్తనోట్ల కట్ట జారి గొడుగు లోంచి పడింది.

అందరి నోళ్ళూ ఆశ్చర్యంతో తెరుచుకు పోయాయి. ఎవ్వరూ పన్నెత్తి మాట్లాడ లేదు.

ఇన్‌స్పెక్టరు ముందుగా ఆశ్చర్యం లోంచి తేరుకొని "దిస్ ఈజ్ ది ఫస్ట్ వార్నింగ్ ఫర్ యూ." అనేసి వ్యాన్ ఎక్కాడు. "కుర్రాణ్ణి దింపేయ్" అన్నాడు.

సత్యశివసుందరంగారి ముఖంలో మారుతున్న రంగులు జీపు రేపినదుమ్ములో మరుగుపడి పోయాయి.

పులి నోట్లోంచి తంబి బయట పడ్డాడు. కాని, అతని శరీరంమీద మండుతున్న చారలు గొప్పవారి ఘనకార్యాలకి ప్రతీకలు. అతని కళ్ళు శ్రావణ మేఘాలు. ★

